

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Digital Edition

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 180 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | బుధవారం 02- 10 - 2024 | వెల - 2



L.K.R COLLEGE OF NURSING
(Affiliated to Dr. N.T.R U.H.S Vijayawada)
Near J.V.R.R. ITI, V.C. Colony, Nandyal - 518502
అడ్మిషన్లు జరుగుచున్నవి
4 సం॥ల B.Sc., నర్సింగ్ కోర్స్,
అర్హత: ఇంటర్ Bi.P.C., మరియు ఒకేషనల్ నర్సింగ్ పాస్ అయిన విద్యార్థినీ, విద్యార్థులు EAPCET అర్హత సాధించిన వారు అర్హులు.
(మేనేజ్‌మెంట్ కోటా నందు కొన్ని సీట్లు కలవు)
పూర్తి వివరములకు:
85200 10739, 85200 23866
జె.లక్ష్మికాంత రెడ్డి, చైర్మన్


# ఇసుక.. కష్టాలు

- సర్కారు నుంచి రైట్ రైట్
- నేటికీ ఇసుకకు ఇబ్బందులే
- జిల్లాలో 9 ర్యాంపులు గుర్తింపు
- సొమ్ముల చెల్లింపుపై సందిగ్ధత
- ఇసుక ఇవ్వాలని డిమాండ్
- అధికారుల నుంచి నో సిగ్నల్
- అందుబాటులోకి రాని వైనం
- 44 సొసైటీలకు అనుమతి
- భవన యజమానుల మండిపాటు

2లో



(రాజమహేంద్రవరం-1 అక్టోబర్, రిపబ్లిక్ న్యూస్ ) సో..శాడ్.. సమస్య చేతల్లోనే ఉంది.. అయినా పరిష్కారానికి మాత్రం ఎందుకో చేతలు రావడం లేదు.. ఒక పక్కన ప్రజలు ఇసుక కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారుల్లో మాత్రం ఎక్కడా చలనం లేదు. సర్కారు వరమిచ్చినా నేటికీ ర్యాంపులు తెరుచుకోక భవన నిర్మాణ యజమానులు ఇసుకకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.. ఇసుకకు ఎదురుచూపులు తప్పడంలేదు.. సర్కారు రైట్ రైట్ అంటున్నా.. అధికారులు రేపు మాపూ అంటూ వాయిదా వేస్తూనే ఉన్నారు. ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతూనే ఉన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో జూలై 8 నుంచే ఉచిత ఇసు క విధానం అమల్లోకి తెచ్చింది. ఆ తరువాత నిల్వ ఉన్న ఇసుకను ఉచితంగా సరఫరా చేశారు. అయి తే ఇటీవల ఆన్‌లైన్ విధానం అమలుకు అనుమ తిచ్చింది. అయినా ఇంత వరకూ టన్ను ఇసుక ప్రజలకు సరఫరా చేయలేదు. అఖండగోదావరిలో డీసిల్టేషన్ పేరిట ఇసుక తీయడానికి 9 పాయిం ట్లను గుర్తించి.. ఇసుక తీసే బాధ్యతను ఇరిగేషన్ అధికారులకు అప్పగించారు. అయితే కొద్దిరోజుల పాటు వరద వల్ల ఇసుక తీయడానికి ఇబ్బందు లేర్పడ్డాయి. ప్రస్తుతం వరద తగ్గినా ఇసుక తీయ డం లేదు. డీసిల్టేషన్ ద్వారా ఇసుక తీయడానికి ప్రస్తుతం జిల్లా ఎంప్యానల్ కమిటీ 44 బోట్స్‌మన్ సొసైటీలను గుర్తించి వాటికి అనుమతిచ్చింది. అయితే ఇంత వరకూ వర్కు ఆర్డర్లు బోట్స్‌మన్ సొసైటీలకు అధికారికంగా అందలేదు. పైగా అను మతి పొందిన సొసైటీలు గోదావరి నుంచి ఇసుక తీసి గట్టుమీద గుట్ట పెట్ట డానికి డబ్బులెవ రిస్తారనే ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేయడం లేదు.

## తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం




**తిరుపతి, అక్టోబర్01 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్, అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం నేటి మంగళవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న వీరికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి గారు అలిపిరి శ్రీవారి

2లో

## అక్కడ కూడా ఇసుక ఫ్రీ.. సీఎం




సీఎం చంద్రబాబు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. డీకేటీ పట్టా భూముల్లోనూ ఇసుక తవ్వకాలకు అనుమతించేందుకు నిర్ణయం తీసుకున్నారు. పట్టా, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు నిబంధనలను గనులశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.కె.మీనా జారీ చేశారు.

**దసరా నుంచే...**

ఏపీలో ఇల్లు కట్టుకునే వారికి దసరా పండుగ సమీపిస్తున్న క్రమంలో చంద్రబాబు సర్కార్ తీపి కబురు అందించింది. ప్రస్తుతం ఇసుక కోసం ఇక్కట్లు పడుతున్న వారికి కాస్త ఊరటనిచ్చే వార్తను చెప్పింది. ఈ నెల 15 నుంచి ఇసుక రీచ్‌లలో పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అక్టోబర్ 15 నుంచి ఏపీలో ఇసుక కొరత ఉండదని అన్నారు. 15 నుంచి అందరికి ఇసుక అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. వానాకాలంలో వస్తున్న వరదలను దృష్టిలో ఉంచుకొని గతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక రీచ్‌లలో తవ్వకూడదని ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకే రీచ్‌లలో ఇసుక తవ్వకాలను నిలిపివేసినట్లు ఆయన వివరణ ఇచ్చారు.

## రాజస్థాన్‌లో తెలంగాణ పోలీస్ సీక్రెట్ ఆపరేషన్..

### 27 మంది అరెస్ట్!



తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు రాజస్థాన్‌లో చేపట్టిన సీక్రెట్ ఆపరేషన్ సక్సెస్ అయింది. నిరుద్యోగులు, పేదలు, ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుంటూ భారీగా దోచుకుంటున్న 27 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసింది. ఈ మేరకు రాజస్థాన్ సైబర్ ముఠాపై దేశవ్యాప్తంగా పలు సైబ్ నేరాలు నమోదవగా..

2లో

## ఎట్టకేలకు కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియకు మోక్షం..

### హెూంశాఖ మంత్రి కీలక ప్రకటన



అమరావతి, అక్టోబర్ 1:(రిపబ్లిక్ న్యూస్):

2లో

## రుణమాఫీ కాని రైతులకు గుడ్ న్యూస్..

### 5 లక్షల మంది జాబితా సిద్ధం!





రుణమాఫీ కాని రైతులకు తెలంగాణ సర్కార్ త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పనుంది. సాంకేతిక కారణాలతోపాటు ఇతరత్ర సమస్యల కారణంగా ఆగిపోయిన రుణమాఫీని క్లియర్ చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూడు విడతల్లో 2 లక్షల మేర రుణాలు మాఫీ చేయగా.. మిగిలిన 5 లక్షల మంది అర్హుల జాబితాను వ్యవసాయ శాఖ రెడీ చేసింది. దీనిపై ప్రభుత్వం నుంచి పర్మిషన్ రాగానే రైతుల ఖాతాల్లో మొత్తం రూ.5 వేల కోట్లు జమకానున్నాయి.

**రేషన్ కార్డులేని రైతు కుటుంబాలకు..**

అలాగే రేషన్ కార్డులేని రైతులకు కూడా రుణమాఫీ చేయనున్నట్లు తెలుస్తోంది. గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలకుపైగా రేషన్ కార్డు లేని రైతులకు రుణమాఫీ కాలేదని అధికారులు

2లో

## అభివృద్ధితో పాటు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం.



రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

సాయంత్రం 6 గంటల సమయానికి జిల్లాలో 97.47 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.


నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 01, రిపబ్లిక్ న్యూస్ :



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మొత్తాలను ఉదయం 6 గంటలకే లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని 12 వార్డు ఖలీల్ టాకీస్ పక్క సందులో నాలుగో నెల ఇంటి వద్దకే వచ్చి, ఒకటో తారీఖునే పింఛన్ ను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫించన్ దారులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతు చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫించన్ ఎంత వస్తోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని,

-మిగతా2లో

## 14 రాష్ట్రాలకు వరద సాయంగా రూ.5,858 కోట్లు విడుదల చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ:** వరద ప్రభావిత 14 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయక నిధులను మంగళవారంనాడు విడుదల చేసింది. రూ.5,858 కోట్లను విడుదల చేసినట్టు కేంద్ర హెూం శాఖ అధికార ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర విపత్తు సహాయనిధి కి కేంద్ర వాటాగా జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి ఈ నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది.

**తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఏపీకి రూ.1,036 కోట్లు**

తెలంగాణ రాష్ట్రానికి వరద సహాయ నిధిగా రూ.416.80 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లను కేంద్రం విడుదల చేసింది. మహారాష్ట్రకు రూ.1,491 కోట్లు, అసోంకు రూ.716 కోట్లు, బీహార్‌కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు రూ.189.20 కోట్లు, కేరళకు రూ.145.60 కోట్లు, మణి పూర్‌కు రూ.50 కోట్లు,మిజోరాంకు రూ.21.60 కోట్లు, నాగాలాండ్‌కు రూ.19.20 కోట్లు, సిక్కింకు రూ.23.60 కోట్లు, త్రిపురకు రూ.25 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.468 కోట్లు విడుదల చేసింది.

నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల 14 రాష్ట్రాలు వరద ప్రభావానికి గురయ్యారు. కేంద్ర బృందాలు పర్యటించి ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా అడ్వాన్స్‌గా నిదులు విడుదల చేస్తున్నట్టు హెూం శాఖ తాజా ప్రకటనలో పేర్కొంది.

## ముందస్తు దసరా ఉత్సవాలు నిర్వహించిన ఎస్ డి ఆర్ పాఠశాల.

### దసరా వేషాలతో అలరించిన విద్యార్థిని విద్యార్థులు.

నంద్యాల రూరల్ ,1 అక్టోబర్, రిపబ్లిక్ న్యూస్ : పట్టణ శివారులో ఉన్న ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్ నందు ముందస్తు విజయదశమి వేడుకలు అట్టహాసముగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు విద్యార్థులు దశావతారాలు దశావతారాలు రూపంలో ప్రదర్శన చేసి కనువిందు చేసినారు. ఎంతో అద్భుతముగా ఆ యొక్క అవతారంలో విద్యార్థులు ఒదిగి నిజముగా దేవతలు పయనించి దిగి వచ్చారా అన్నట్లుగా ప్రదర్శన ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులను సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను సంస్థ యజమాని చైర్మన్ శనివారపు కొండారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ విజయ శేఖర్, అధ్యాపక బృందము పాల్గొన్నారు.




### అభివృద్ధితో పాటు

## సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం.

**సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు.**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. వందరోజుల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నంద్యాల పట్టణం లోని ఎస్బిఐ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందజేశారు. సాయంత్రం 6 గంటల సమయానికి జిల్లాలో 2,12,712 మందికి పింఛన్ పంపిణీ చేసి 97.47 శాతం పెన్షన్లను పంపిణీ పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

పాదాల మెట్ల మార్గం చేరుకున్నారు. వీరికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.

కాలి నడకన ఉప ముఖ్యమంత్రి రాత్రి 8 గంటలకు తిరుమల చేరుకుని రాత్రికి బస చేస్తారు.

అక్టోబర్ 2 న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం 11.05 గంటలకు మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. బుధవారం రాత్రి తిరుమలలో బస చేస్తారు. అక్టోబర్ 3 న సా.4.30 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతిలో జరగనున్న వారాహి సభ కార్యక్రమంలో పాల్గొని రా8.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడ తిరుగుప్రయాణం కానున్నారు.

## ఎట్టకేలకు కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియకు మోక్షం..

ఆంధ్రప్రదేశ్ లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. మొత్తం 6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చెయ్యనున్నారు. గత 2022 కాలంలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా, అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సహా పలు కారణాల వల్ల వాయిదా పడడంతో పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ (సివిల్) 3580, కానిస్టేబుల్ (%ఖూూూ%) -2520 పోస్టుల ప్రక్రియ వాయిదా పడింది.

ప్రిలిమినరీ దాత పరీక్షకు మొత్తం 3,622 మంది హెూంగార్డులు హాజరవగా.. అందులో 382 మంది హెూంగార్డులు మాత్రమే అర్హత సాధించారు. ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించని 100 మంది హెూంగార్డులు 14 రిట్ పిటిషన్లను హైకోర్టులో వేశారు. హెూంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించడం ద్వారా హెూంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు. ఆ వంద మంది హెూంగార్డులను తదుపరి దశకు అనుమతించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి రిక్రూట్మెంట్ ప్రక్రియ వెనుక పడింది. ఈ విషయంపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.

దీనిపై న్యాయ సలహా తీసుకొని.. ఆ సలహా మేరకు ఈ రిక్రూట్మెంట్ ప్రక్రియలో రెండవ దశ (%ూమీ/ూజు%)ను వెంటనే కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి రెండవ దశ అప్లికేషన్ ఫారం నింపడానికి, భర్తీ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అధికారిక వెబ్సైట్ లో పొందుపరుస్తామని హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. రెండవ దశలో ఉత్తీర్ణులైన వారికి మూడవ దశ ప్రధాన పరీక్ష జరగనుంది.

## అక్కడ కూడా ఇసుక ఫ్రీ.. సీఎం

20 రోజులపాటు జయపుర, నాగౌర్, జోధ్పూర్లో సోదాలు నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి 31 బ్యాంక్ చెక్బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.

**రూ.114కోట్లు బాధితులకు తిరిగి ఇప్పించాం..**

ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ శిఖా గోయల్ మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 2,233 సైబర్ కేసులు నమోదవగా తెలంగాణలో 189 రిజిస్టర్ అయినట్లు పోలీసులు తెలిపారు. ఇదే క్రమంలో సైబర్ నేరగాళ్ల అరెస్టుకు బంధించి వివరాలను వెల్లడించిన గోయల్.. అనుమానిత లింక్స్ క్లిక్ చేయొద్దని సూచించారు. 'ఈ ముఠా 29 ఫేక్ అకౌంట్స్ ద్వారా రూ.11.01కోట్లు లూటీ చేసింది. తెలంగాణలో వీరు 189 కేసుల్లో రూ.9కోట్లు దోచేశారు. రూ.114కోట్లను బాధితులకు తిరిగి ఇప్పించాం. నిందితుల వద్ద 13 ఏటీఎం కార్డులు, ఏడు చెక్బుక్, రెండు హార్డ్డిస్క్లు, 31 సెల్ఫోన్లు, 37 సిమ్కార్డులు స్వాధీనం చేసుకున్నాం. పోలీసుల నిఘా పెరగడంతో ఈ ముఠాలు మారమూల గ్రామాలపై దృష్టి పెడుతున్నాయని గోయల్ చెప్పారు.

**సైబర్ నేరాలకు హబ్..**

రాజస్థాన్ ముఠా రాష్ట్రంలో భారీగా నేరాలకు పాల్పడింది. దక్షిణ ఆసియా సైబర్ నేరాలకు హబ్లా మారాయి. సైబర్ నేరగాళ్లు మోసం చేస్తే వెంటనే కాల్ సెంటర్లో ఫిర్యాదు చేయాలి. టెక్నికల్ అవెడిన్స్ ఆధారంగానే ఈ నిందితులను పట్టుకోగలిగాం. స్పెషల్ ఆపరేషన్ కోసం మరిన్ని ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని గోయల్ తెలిపారు.

## ఇసుక..కష్టాలు!

రెవెన్యూ, ఇతర అధికారులు చెప్పలేకపోతు న్నారు. దీంతో మొన్నటి వరకూ తమకు అవకాశం ఇవ్వాలని అందరిపై తీవ్ర ఒత్తిడి తెచ్చిన బోట్స్ మన్ సొసైటీలు ఇవాళ అనుమతిచ్చిన తర్వాత డబ్బులెవరిస్తారనేది తేలక ఇసుక తవ్వడం ఆరం భించలేదు. పైగా అధికారులు వారిని పిలిచి ఆర్డర్లు చూపించలేదు. డబ్బు ఎలా అందుతుందనేది ఇం త వరకూ స్పష్టం చేయలేదు. అనుమతి పొందిన సొసైటీలతో మీటింగ్ పెట్టి విధివిధానాలు చెప్ప గ లిగితే ఇప్పటికే ఇసుకతీత మొదలయ్యేది. ఎందు కో అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు.

**డబ్బు ఎలా వస్తుందో..**

బోట్స్మన్ సొసైటీల భయాలకు కారణాలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో జేపీ,ప్రతిమా సంస్థల ద్వారా ఇసుక తీసినందుకు సుమారు రూ.30 లక్షల వరకూ బోట్స్మన్ సొసైటీలకు డబ్బు రావాల్సి ఉంది. ఈ మేరకు మైన్స్ అధికారు లు బిల్లులు చేశారు. అయితే జేపీ, ప్రతిమా సంస్థలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బు చెల్లించకపోవడంతో వారిపై చర్య తీసుకునే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో బోట్స్మన్ సొసై టీల పాత బకాయిలు చెల్లించకుండా నిలు పుదల చేశారు. దీంతో ఇసుకతీతకు ముందుకు రావడం లేదు. బోట్స్మన్ సొసైటీలు నిర్వహించేది పెద్దలే అయినప్పటికీ.. పనిచేసేది మాత్రం సామా న్యులే. రోజువారీ కానీ.. వారానికి ఒకసారి కానీ డబ్బులు ఇవ్వవలసిందే. పైగా ఇసుక తీసినందుకు ప్రభు త్వం ఇచ్చే డబ్బు ఎలా చెల్లిస్తారనే విష యంలో స్పష్టత లేదు. అధికారులు స్పష్టత ఇస్తే ఇసుక తీత పనులు మొదలయ్యే అవకాశం ఉంది.

**9 పాయింట్లు..44 సొసైటీలు..**

ప్రస్తుతం డీసిల్టేషన్ పాయింట్లలో ఇసుక తీయ డానికి గాయత్రి,కోటి లింగాల,కొవ్వూరు ప్రాంతాల్లో 9 పాయింట్లలో 44 బోట్స్మన్ సొసైటీలకు ఇప్ప టికే అధికారులు అనుమతిచ్చారు. కానీ పాయిం ట్లు తక్కువ. సొసైటీలు ఎక్కువ. తీసిన ఇసుక ఏ సొసైటీ ఎక్కడ పోగుపెట్టాలనే విషయంలోనూ స్పష్టత లేదు. అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. సొసైటీలు మాత్రం ర్యాంపుల్లో బాటలు, బోట్లు సిద్ధం చేసుకున్నాయి. అధికారుల నుంచి స్పష్టత లేక ఇసుక తీత ఆరం భం కావడంలేదనే విమర్శలు వస్తున్నాయి.

**అధికారులదే ఆలస్యం..**

వాస్తవానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ ఎస్సీ) ఉంది. దీనికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చైర్మన్గా ఉంటారు. డీఎల్ఎసీ చైర్మన్, మైన్స్ ఏడీకి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఉం టుంది. ప్రస్తుతం ఇసుక తీత మొదలై సరఫరా జరిగితే ఇసుక తవ్వకం,లోడింగ్, ఇతర పరిపాలన పర మైన ఖర్చులకు వచ్చే డబ్బు వారి అకౌం ట్లో జమవుతుంది. అదే డబ్బును బోట్స్మన్ సొసైటీ లకు తిరిగిస్తారు. కానీ దీనిని ఏవిధంగా ఇస్తార నేది స్పష్టత లేక సమస్య జఠిలమై కూర్చుంది. ఇక్కడ మరో సమస్య కూడా ఉంది. మొత్తం 9 డీసిల్టేషన్ పాయింట్లలో ఇసుక తీయడానికి ప్ర స్తుతం 44 సొసైటీలకు అనుమతిచ్చారు. అయితే వీటి సంఖ్య 74 పెరుగుతుందనే ప్రచా రం ఉం ది. వీటన్నింటికీ కలిసి ఒకే బ్యాంక్ ఖాతా తెరుస్తా రని, ఒకే ఒకరు ఈ వ్యవహా రాన్ని ఆఫ్ లైన్లో నడిపే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగు తుం డడంతో, స్పష్టత కోసం కూడా బోట్స్మన్ సొసై టీ నిర్వా హకులు ఎదురుచూస్తున్నారు . కానీ ఇసుక తీత ఆలస్యం కావ డంతో ఇసుక కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక నైనా అధికారులు స్పం దించి ఇసుక తీతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు న్నారు.

## చెరువు ఆక్రమణ!

**తుమ్మపాలలో రెచ్చిపోతున్న కబ్జాదారులు**

**కొత్త చెరువు గట్టుతోసహా గర్భం ఆక్రమణ**

**సెంటు రూ.3 లక్షలకు అమ్ముకుంటున్న వైనం**

**తొలుత పాకలు ఏర్పాటు.. తరువాత పక్కా ఇళ్ల నిర్మాణం**

**పట్టించుకోని ఇరిగేషన్, పంచాయతీ అధికారులు**



తుమ్మపాల (అనకాపల్లి), సెప్టెంబరు 01 (రిపబ్లిక్ న్యూస్) అనకాపల్లి మండలం తుమ్మపాలలో జలవనరుల శాఖకు చెందిన సాగునీటి చెరువు ఆక్రమణలకు గురవుతున్నది. కబ్జాదారులు చెరువు కట్టను ధ్వంసం చేసి దర్జాగా ఆక్రమిస్తున్నారు. తొలుత చిన్నపాటి పాకలు వేసి, కొంతకాలం తరువాత రేకుల షెడ్లు, పిమ్మట పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. మరికొంతమంది సెంటు రూ.3 లక్షల చొప్పున అనధికారికంగా విక్రయాలు జరుపుతున్నారు.

అనకాపల్లి కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పడిన తరువాత పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో భూముల విలువ గణనీయంగా పెరిగింది. దీంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ స్థలాలు, కొండవాలు ప్రదేశాలు, బంజరు భూములు, చెరువులపై పడింది. మేజరు పంచాయతీ తుమ్మపాలలో మెయిన్రోడ్డును ఆనుకుని సర్వే నంబరు 266లో ఆరు ఎకరాల 63 సెంట్లల్లో కొత్తచెరువు విస్తరించి ఉంది. దీనికింద సుమారు 50 ఎకరాల ఆయకట్టు వుంది. ప్రధాన రహదారిని ఆనుకుని వుండడంతో ఇక్కడ సెంటు రూ.5-7 లక్షలు పలుకుతున్నది. దీంతో కొంతమంది స్థానికులు కొత్తచెరువును ఆక్రమించడం మొదలుపెట్టారు. చెరువు గట్టును ధ్వంసం చేసి కబ్జా చేస్తున్నారు. తొలుత పశువుల పాకలు వేసి, కొంతకాలం తరువాత పక్కానిర్మాణాలు చేపడుతున్నారు. మెయిన్రోడ్డు వైపున కొంతమంది భవనాలను నిర్మించి వాణిజ్య అవసరాలకు అద్దెకు ఇస్తున్నారు. కొత్తచెరువులో సుమారు 1.5 ఎకరాల భూమి కబ్జాకు గురైందని ఆయకట్టు రైతులు చెబుతున్నారు. ఇక్కడ సెంటు రూ.5 లక్షల చొప్పున అనధికారికంగా విక్రయాలు జరుపుతున్నారు. కబ్జాదారులు తమ అక్రమ సంపాదనలో కొంతమొత్తాన్ని అధికారులకు, కిందిస్థాయి సిబ్బందికి ఇస్తుండడంతో చెరువు ఆక్రమణల గురించి పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువు గట్టును ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న వారికి పంచాయతీ అధికారులు ఆస్తి పన్ను విధిస్తున్నారని, దీనిని ఆధారంగా చేసుకుని విద్యుత్ సిబ్బంది కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు గట్టు, గర్భం ఆక్రమణకు గురైతే భవిష్యత్తులో చెరువులో పూడికతీత పనులు చేపట్టడం సాధ్యం కాదని అంటున్నారు. తక్షణమే ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తుమ్మపాల కొత్తచెరువులో ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు.

**ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటాం**
**ఈశ్వరరావు, తుమ్మపాల పంచాయతీ ఈవో**

తుమ్మపాల పంచాయతీ పరిధిలోని కొత్త చెరువులో ఆక్రమణలను గుర్తించి చర్యలు తీసుకుంటాం. ఎంత మేర ఆక్రమణకు గురైందో రెవెన్యూ అధికారులతో సర్వే చేయిస్తాం. ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వడంతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.



## గొల్లత్తగుడికి గుర్తింపేది!

తెలంగాణ అంటేనే చరిత్ర. తరచిచూస్తే గతమంతా ఘనవైభవమే. ఆదిమానవుల కాలం నుంచి చాళుక్యులు, కాకతీయులు, నిజాం రాజుల దాకా ఈ నేల అణువణువూ అత్యద్భుతం. ప్రతీ నిర్మాణం అపురూపం. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల, కల్వకుర్తి రహదారిలో ఆల్వాన్పల్లి దగ్గర అత్యంత చరిత్రాత్మకమైన, ప్రాచీనమైన గొల్లత్తగుడిగా జనం పిలుచుకునే జైన దేవాలయం ఉంది. ఈ ఆలయం హిందూ దేవాలయ వాస్తు శైలికి భిన్నంగా ఉంటుంది. చరిత్రకారులు ఈ ఆలయాన్ని 'ఆది మందిరం'గా వ్యవహరిస్తారు. క్రీస్తుశకం 7, 8 శతాబ్దాలలో రాష్ట్ర కూటుల పాలనలో పూర్తిగా ఇటుకల దొంతరలా 65 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ ఆలయం నేటికీ చూపరులకు విభ్రాంతి గొలుపుతుంది.

భూలోక మల్లుని పేర వేయించిన శాసనం ఇక్కడ లభించింది. ఈ ఆలయం ప్రక్కనే జైనులు భక్తితో ప్రణమిల్లే జినుని ఆరడుగుల రాతి పాదాలు నిలబెట్టి ఉన్నాయి. ఈ దేవాలయ నిర్మాణానికి వాడిన ఇటుకల తయారీ శైలి దేశంలో మరెక్కడా కనిపించదు. దొంగలు గుప్తనిధుల కొరకు త్రవ్వకాలు జరిపిన నేపథ్యంలో 1950 సంవత్సరంలో రెండు జైన తీర్థంకరుల విగ్రహాలలో ఒకటి మహబూబ్ నగర్ పిల్లల మర్రి మ్యూజియానికి, ఇంకొకటి హైదరాబాద్ స్టేట్ మ్యూజియానికి తరలించారు. ప్రస్తుతం ఈ ఆలయం పురావస్తుశాఖ అధీనంలో, చుట్టూ ఎత్తయిన ప్రహరీతో కాపలా వ్యక్తి పహరాలో ఉంది. ఇలాంటి ఆలయం దేశం మొత్తంలో ఇంకొకటి ఉత్తరప్రదేశ్లో ఉంది. అద్భుతమైన ఈ ఆలయాన్ని చరిత్ర జిజ్ఞాసువులు తప్పక సందర్శించాలి.

ఇంతటి ఘన చరిత్ర కలిగిన అలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంది. గొల్లత్తగుడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశం చాలా ఉంది. దేశ విదేశాల నుండి సందర్శకులు, పరిశోధకులు ఈ ఆలయానికి విచ్చేసి ఇక్కడి ఘన చరిత్రను ప్రపంచానికి చాటే అవకాశం ఉంటుంది. దీంతో పాటు మన ప్రాచీన చరిత్ర, ఆనవాళ్లను భావితరాలకు అందించినవారిమవుతాం. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సొంత జిల్లాకు చెందిన ఈ పురాతన ఆలయం అభివృద్ధికి నోచుకుంటే ఈ ప్రాంతానికి, రాష్ట్రానికి మరింత గుర్తింపు తెచ్చే అవకాశం ఉంటుంది. ప్రత్యేక నిధులను కేటాయించి ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తే ఇక్కడ సందర్శకులు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆశిద్దాం.

## వన్యప్రాణులు, ప్రకృతిపై అవగాహన కల్పించాలి

కొడంగల్/బొంరాసపేట్ /వికారాబాద్, అక్టోబరు 1 (రిపబ్లిక్ న్యూస్) : విద్యార్థులకు వన్యప్రాణులు, ప్రకృతి పట్ల అవగాహన చాలా ముఖ్యమని కలెక్టర్ ప్రతీక్జైన్ తెలిపారు. మంగళవారం జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని హైస్కూళ్ల విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. చిన్నప్పటినుంచే పిల్లలకు ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణ గురించి తెలియజేయాలని, అది భవిష్యత్తు తరాలకు చాలా అవసరమని తెలిపారు. డీఎఫవో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. మనిషి ప్రకృతిలో భాగం కాబట్టి ప్రకృతిని సంరక్షించినప్పుడే మానవుడు కూడా సంరక్షించబడుతాడని తెలిపారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేస్తాం

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీక్జైన్ కొడంగల్ తహసీల్దార్ కార్యాలయం నుంచి కాన్ఫరెన్స్లో మాట్లాడారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రతీక్జైన్ ఆదేశించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఎంపీయూపీఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ట్రైబల్ గురుకుల పాఠశాల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా బొంరాసపేట్ మండలంలోని సూర్యనాయక్ తండా, జానకంపల్లి, తుంకిమెట్ల గ్రామాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, అమ్మఆదర్శ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్రెడ్డి, తహసీల్దార్ విజయ్కుమార్, ఉషశ్రీ, వెంకన్నగౌడ్, నాయకులు మల్లికార్జున్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.



## రుణమాఫీ కాని రైతులకు గుడ్ న్యూస్..

### 5 లక్షల మంది జాబితా సిద్ధం!

నిర్ధారించారు. ఆధార్, బ్యాంకు పాసుబుక్లలో తప్పుగా ఉన్న పేర్లను కూడా అధికారులు సవరించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 20 వేలకు పైగానే.. ఆధార్, బ్యాంక్ అకౌంట్ తప్పులను అధికారులు సరిచేసినట్లు సమాచారం.

తెలంగాణలో రేవంత్ సర్కార్ జూలై 18వ తేదీన రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభించింది. మొదటి విడతలో 11 లక్షల 34 వేల రైతులకు లక్ష రుణం చేసింది. ఇందుకు 6 వేల కోట్ల నిధులు జమచేసింది. జూలై 30న రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలున్న 6 లక్షల 40 వేల మంది అన్నదాతల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ చేసింది. ఆగస్టు 17న మూడో విడుతలో భాగంగా లక్షన్నర నుంచి 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసింది.

**ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు..**

ఇదిలా ఉంటే.. రుణమాఫీపై ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు మహా ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులైన రైతులందరికీ వెంటనే రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## భూములను వెనక్కు తీసుకునేందుకు అంగీకరించిన ముడా




ముడా భూ కుంభకోణం వ్యవహారం ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ గా మారింది. సీఎం సిద్ధరామయ్యపై ఈడీ కేసు నమోదు చేసింది. దీంతో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద కుదుపుకు గురయింది. ఈ మొత్తం వ్యవహారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు తలనొప్పిగా మారింది. దీని కారణంగా ఆయనను అరెస్ట్ చేస్తారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య భార్య పార్వతి భూముల్ని తిరిగి ఇచ్చేస్తామని నిన్న ప్రకటన చేశారు. వాటి విషయంలో ఈరోజు ముడా కీలక నిర్ణయం తీసుకుంది. భూముల్ని తిరిగి తీసుకునేందుకు అంగీకరించింది.

తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న ముడాకు చెందిన 14 ప్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు నిన్న సిద్ధరామయ్య భార్య పార్వతి ప్రకటించారు. ఈ వ్యవహారంలో ఈమె కూడా నిందితురాలిగా ఉన్నారు. ఈ భార్య భర్తలతో పాటూ సిద్ధరాయ్య బావమరిది కూడా నిందితులుగా ఉన్నారు. మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇలా దారితీస్తాయని అస్సలు ఊహించలేదు. తన భర్త గౌరవం కంటే ఆస్తులు ఏమీ ముఖ్యం కాదు...అందుకే వాటిని తిరిగి ఇచ్చేయాలని అనుకుంటున్నాను అని పార్వతి చెప్పారు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబసభ్యులతోనూ చర్చించకుండా నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిదని సీఎం వైఫ్ వివరించారు. నా భర్త రాజకీయ కుట్రలో ఇరుక్కుపోతున్నారు. అదెంత మాత్రం తాను సహించనని ఆమె అన్నారు. అవసరం అయితే ఎలాంటి దర్యాప్తుకు అయినా సహకరిస్తానని చెప్పారు. దీనికి సంబంధించి వివరంగా పార్వతి లేఖ రాశారు.

# సైబర్ భద్రత, ఆత్మహత్యల నివారణ పై అవగాహన

### సబ్ ఇన్స్పెక్టర్ సురేష్



**నంద్యాల క్రైం, అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం సిబ్బంది, నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని నేషనల్ కళాశాలలో సైబర్ భద్రత, ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లడుతూ మీ మొబైల్స్ ఫోన్ లలో ఏ కొత్త లింక్ వచ్చిన క్లిక్ చేస్తే మీరు సమస్యలో పడినట్టే అన్నారు. నేడు పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానం మంచికోసం ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఎవరు కుడా తమ ఓటిపి, పాస్వర్డ్స్, తదితర విషయాలను ఇతరులతో చెప్పకపోవడం మంచిదన్నారు. మీరు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నట్టు అయితే వెంటనే 1930 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ సురేష్ తెలియజేశారు. కొత్తగా సైబర్ నేరగాళ్ళు ప్రభుత్వ పథకాల పై కూడా దృష్టి పెట్టారని ఆయన చెప్పారు. ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు మీరు అర్హులు అయ్యారని చెప్పి వస్తున్నా ఫోన్ కాల్, మెసేజెస్ ను ఎలాంటి పరిస్తితుల్లో నమ్మవద్దని, గుర్తు తెలియని లింక్స్ పై క్లిక్ చెయ్యవద్దని అవగాహన కల్పించారు.

ఈ అవగాహనా సదస్సులో భాగంగా సైబర్ క్రైమ్ టీం సభ్యులు రాఘవేంద్ర, ఈశ్వర్ సోషల్ మీడియా, సైబర్ క్రైమ్స్ పై అవగాహనా కల్పించారు. ఈ సదస్సులో నంద్యాల జెఎసి కన్వినర్ మౌలానా అబ్దుల్లా, గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్, డా.ఆరిఫా బాను, డా. మహమ్మద్ రఫీ, డా.జఫరుల్లా, నంద్యాల టూ టౌన్ ఎస్ఐ సురేష్, నేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఖాన్, నంద్యాల సైబర్ టీం సభ్యులు రాఘవేంద్ర, ఈశ్వర్, అబ్దుల్ బిన్ లైస్, నంద్యాల జెఎసి నేతలు మార్కెట్ అర్షద్, అక్బర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్బాబ్ నర్సింగరావు మున్సిపల్ హై స్కూల్

**(రిపబ్లిక్ న్యూస్ నంద్యాల 1-10-24)**

ఉమ్మడి నంద్యాల, కర్నూలు జిల్లాల అండర్ -14,17 బాలబాలికల హ్యాండ్ బాల్, మరియు -17 జూడో క్రీడాంశంలో సంబంధించి ఎంపిక పోటీలు జరిగినవి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా మాజీ ఒలంపిక్ చైర్మన్

**శ్రీ డాక్టర్ జి రవికృష్ణ గారు, జిమ్ వీణ**

**శ్రీ ప్రవీణ్ కుమార్,**

ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ ఎస్ అసదుల్లా హుస్సేన్ గారి అధ్యక్షతన ఈ కాలం ఈ కార్యక్రమం ప్రారంభించబడింది.

ఉమ్మడి జిల్లా నుండి దాదాపుగా 400 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొన్నారు.

ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు

కర్నూలు జిల్లా తరపున రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఆటల పోటీలలో పాల్గొంటారని నంద్యాల జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ (వి శివ కుమార్) తెలియజేశారు,

పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా భోజనము ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మాజీ %స్త్రట% సెక్రటరీ జీ లక్ష్మయ్య, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు అయినటువంటి శ్రీ పి ప్రభాకర్, బత్తుల రవికుమార్, మరియు ఉపాధ్యాయులు ప్రతాప్, వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, నాగ శేషులు,



రవికుమార్, రాణమ్మ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మార్కెట్ యార్డులో ఇసుక మాయమైన సంఘటనపై

# పోలీసులు కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే గంగుల డిమాండ్...




**ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో ఇసుక మాయమైన సంఘటనపై పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డలోని ఇసుక డంప్ యార్డ్ ను ఆయన వైసీపీ నాయకులు, అనుచరులతో కలిసి సందర్శించారు. అనంతరం గంగుల మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల గృహ నిర్మాణాల కోసం కేటాయించిన 620 మెట్రిక్ టన్నుల ఇసుక మాయం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజ్ లను పరిశీలించాలని ఒకటి కాదు రెండు కాదు.. 20 లారీలల్లో తరలిస్తే తప్ప అన్ని టన్నుల ఇసుక ఎలా మాయం అవుతుందని ప్రశ్నించారు. జమ్మలమడుగు నుండి లారీలు, ట్రాక్టర్లలో ఇసుకను కొని తెచ్చుకుంటుండగా పట్టుకొని స్టేషన్లలో ఉంచి జరిమానాలు విధిస్తున్నారన్నారు. అధికారులు స్టేషన్ కు వెళితే ఫిర్యాదులు ఎందుకు తీసుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రశ్నించారు. దీనిపై ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి డిమాండ్ చేశారు.



# జిల్లాలో 105 ప్రైవేట్ మద్యం దుకాణాల దరఖాస్తులకు ఆహ్వానం

### ఏడు ఎక్సైజ్ స్టేషన్లో నేరుగా ధరఖాస్తు చేసుకునే వెలుసుబాటు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో 105 ప్రైవేట్ మద్యం దుకాణాల లైసెన్లకు నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేశారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ నూతన మద్యం పాలసీపై వివరాలు తెలిపారు. జిల్లాలో టెండర్ల ప్రక్రియ మొదలైందని ఎవరైన టెండర్లు వేయాలంటే నాన్రెఫండబుల్ రూ.2 లక్షలు బ్యాంక్ లో డీడీ చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నేటి నుంచి ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ధరఖాస్తుకు




సమయం అన్నారు. 11వ తేది ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో లాటరీ తీయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఎస్ వి.రాముడు, సీఐ కృష్ణయ్య, ఎక్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలాల వారీగా మద్యం దుకాణాలు ఇలా.

బండిఆత్మకూరు 3, నంద్యాల పురపాలక 10, నంద్యాల రూరల్ 4, గడివేముల 2, మహానంది 3, పాణ్యం 2, నందికోట్కూరు పురపాలక 4, నందికోట్కూరు రూరల్ 2, జూపాడుబంగ్లా 1, మిద్దూరు 2, పగిడ్యాల 1, ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ 4, ఆళ్లగడ్డ రూరల్ 2, చాగలమర్రి 3, గోస్పాడు 3, రుద్రవరం 3, శిరివెళ్ల 4, బనగానపల్లి 7, అవుకు 2, కొలిమిగుండ్ల 3, డోన్ మున్సిపాలిటీ 4, బేతంచెర్ల పంచాయితీ 4, డోన్ రూరల్ 2, బేతంచెర్ల రూరల్ 3, ప్యాపిలి 3, కోయిలకుంట్ల 5, దొర్నిపాడు 1. సంజామల 4, ఉయ్యాలవాడ 1, ఆత్మకూరు మున్సిపాలిటీ 4, ఆత్మకూరు రూరల్ 2, కొత్తపల్లి 1, పాములపాడు 1, శ్రీశైలం 2, వెలుగోడు 3 దుకాణాలు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన దినోత్సవం

### గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ లో రక్తదాన శిబిరం.

### రక్తదానం చేసిన గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

**నంద్యాల అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్):**

మంగళవారం జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ సహకారంతో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావల్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, మౌలాలిరెడ్డి మాట్లాడుతూ ప్రజలలో రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించి తద్వారా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణం కాపాడడానికి మనకు గొప్ప అవకాశం దొరికినట్టుగా భావించాలని అన్నారు. ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, గుండె ,మెదడు వంటి పెద్ద ఆపరేషన్లు చేసే సమయంలో రక్తం ఎక్కించాల్సిన అవసరం ఏర్పడుతుందని, ఆ పరిస్థితిలో సమయానికి రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుందని అన్నారు. యువత ముఖ్యంగా రక్తదానానికి



ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**తదుపరి రక్తదానం చేసిన రక్త దాతలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.**

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సభ్యులు మేడం చంద్రశేఖర్, విజయ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి సద్దాం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, అధిక సంఖ్యలో బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ ఫెయిర్




**ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చెకుముకి సైన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాఘవయ్య మాట్లాడుతూ సైన్స్ పట్ల ప్రతి ఒక్క విద్యార్థులు సదవగాహన కలిగి ఉండాలన్నారు.పట్టణానికి చెందిన ప్రజ్ఞ గర్ల్స్ హై స్కూల్ విశ్వశాంతి స్కూల్ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారు లు




**ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవిఆర్ ఉన్నత పాఠశాల కు చెందిన క్రీడాకారులు స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న డింపుల్, వంశి అనే విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.




## వస్త్ర దుకాణంలో నగదు... నగలు చోరీ..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని కందుకూరు రోడ్డులో ఉన్న మదీనా సారీ సెంటర్ లో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దుకాణం యజమాని షేక్ అబ్దుల్లా, హసీనా వివరాల మేరకు షాపులో ఉన్న 65 వేల రూపాయలు నగదు, బంగారు చెవి దిద్దులు నాలుగు ఉంగరాలను దోపిడీ చేసినట్లు తెలిపారు. పావన అపార్ట్మెంట్ సమీపంలోని సీ.సీ కెమెరాలు పనిచేయకపోవడాన్ని గమనించిన దొంగలు ఈ దోపిడీకి పాల్పడినట్లు దుకాణం యజమానులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కరాటే లు

### . స్వీయ రక్షణకు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అవసరం: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల అక్టోబర్ 1( రిపబ్లిక్ న్యూస్):**

ఉమ్మడి కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 అండర్ 17 కరాటే జిల్లా జట్టు ఎంపిక పోటీలలో నంద్యాల కరాటే క్రీడాకారులు జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన బోతున్నారు.

కరాటే మాస్టర్ బాలకృష్ణ శిక్షణలో శిక్షణ పొందిన గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన అమీర్ భాష, సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాల కు చెందిన సఖియా,రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన ఏడుకొండలు జిల్లా కరాటే జట్టుకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా కళారాధన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు, డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, కరాటే మాస్టర్ బాలకృష్ణ, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

## కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే బుడ్డా.


### టిడిపి ప్రభుత్వం లోనే గ్రామాభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమం .



**వెలుగోడు అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు వెలుగోడు గ్రామంలోని ద్వారకా నగర్ లో టిడిపి నాయకులు, అధికారులతో కలిసి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.అంతకుముందు ద్వారక నగర్ కు విచ్చేసిన బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి టిడిపి నాయకులు బొకేలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ 100 రోజుల్లో ఉమ్మడి మ్యానిఫెస్టోలు తెలిపిన విధంగా వృద్ధాప్య వితంతు పెన్షన్లు రూ.4వేలకు , వికలాంగులకు 6000 రూపాయలకు పెంపు ,మెగా డీఎస్సీ, గ్రామీణ అభివృద్ధికి పంచాయతీకి నిధులు, అన్నక్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5లకే భోజనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.. వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలన గాలికి వదిలేసి, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర సంపద సర్వనాశనం చేసి ఏ శాఖలోనూ ఒక్క రూపాయి నిధులు లేకుండా దోచేసి సంక్షోభంలోకి నెట్టేశారని నాయకులు అన్నారు, సంక్షోభ సమయంలో . రాష్ట్ర ప్రజలు నమ్మకంతో ఎన్డీయే కూటమిని గెలిపించారని, ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి అని అన్నారు. . అర్హులైన ప్రతి కుటుంబానికి పింఛన్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి రాష్ట్ర అవార్డు గ్రహీత అమీర్ హంజా, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, డాక్టర్ జాకీర్ హుస్సేన్, శంకర్ రెడ్డి ,కలిలుల్లా ఖాన్ ,సూర్యనారాయణ, పాల శంకర్ రెడ్డి , హుస్సేన్, చంద్ర, శీలం వీరభద్రుడు సంజీవరాయ ప్రసాద్, తెలుగు రమణ ,ఇంతియాజ్, వాసం పుల్లయ్య, తాసిల్దార్ శ్రీనివాసులు ఈవో హరిలీల సచివాలయ సిబ్బంది ,రెవెన్యూ సిబ్బంది, ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు , పునరుద్ధరణ కార్యక్రమ కార్యచరణ

### టిడిపి ముఖ్య నాయకులతో సమావేశమైన ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్):** : టీడీపీ సభ్యత్వ నమోదు , పునరుద్ధరణ కార్యక్రమ కార్యచరణ ఈరోజు నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ముఖ్య కార్యకర్తలు (కౌన్సిలర్లు , యూనిట్ ఇంచార్జ్ , క్లస్టర్ ఇంచార్జ్ , వార్డు ఇంచార్జ్ ) లతో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమావేశం అయ్యారు

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు అనేది ఒక గుర్తింపు మాత్రమే కాదని తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని తెలుగు జాతి అభ్యున్నతి కోసం పాటుపడిన తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవడం అనేది గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు . సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు ఏదైన అనుకోని సంఘటన జరిగినపుడు రూ.2లక్షల ఆర్థిక భరోసా కల్పించడం దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా నిర్ణయం తీసుకోలేదన్నారు . సభ్యత్వం అందరూ నమోదు చేసుకుని రాష్ట్రంలోనే నంద్యాలను మొదటి స్థానంలో నిలపాలన్నారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున , శ్రీదేవి , జైనాభి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ , సభ అధ్యక్షులు గోవిందు నాయుడు మరియు వార్డు , గ్రామ ఇంచార్జ్ , క్లస్టర్లు , యూనిట్ ఇంచార్జ్ , టిడిపి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## రస్తా ఆక్రమణ తొలగింపులో కదలిక.

**వెలుగోడు అక్టోబర్ 1 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు పట్టణంలోని రాజా వీధిలో గల రస్తా ఆక్రమణల సమస్య మంగళవారం నాటికి అధికారుల చర్యలతో చిన్నపాటి కదిలిక ఏర్పడింది. రాజా వీధి నుంచి ఎనుముల వీధికి వెళ్లే రస్తా ఆక్రమణలకు గురి అయింది. 4%శీ%6/1 సర్వేనెంబర్ లో గల రస్తా సుమారు 13 అడుగుల వరకు ఉండాల్సి ఉండగా, కొందరు నివాస గృహాలు ఏర్పాటు చేసుకోవడంతో ఆక్రమణకు గురికావడంతో 2023 జనవరి 3వ తేదీన అదే కాలనీకి చెందిన పార్వతయ్య గ్రామపంచాయతీలో ఆక్రమ తొలగింపు పై ఫిర్యాదు చేశారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కలెక్టర్ నిర్వహించే స్పందనకు 12సార్లు, ఆత్మకూరు సివిల్ కోర్టులో, మరియు లోక్ అదాలత్ యందు ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు కదలకపోవడంతో, ఐదు నెలల క్రితం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి ఐదు మంది అధికారులతో కూడిన ఒక కమిటీని ఆక్రమణ తొలగింపు పై ఏర్పాటు చేశారు. ఐదు మంది కమిటీ సభ్యులైన తాహ సిల్దార్, ఎంపీడీవో, ఎస్సై,ఇ ఓ ఆర్ డి, కార్యదర్శిలు ఆక్రమణ గురైన రస్తా ను పరిశీలించి , కొలతలు వేసి మార్కింగ్ వేయడం జరిగింది. తర్వాత ఆక్రమణల దారులకు గ్రామపంచాయతీ అధికారులు మూడు నోటీసులు ఇవ్వడం జరిగింది. కలెక్టరు, డిపిఓ ఆదేశాలతో అర్జీ దారుడు పార్వతయ్య మంగళవారం తన ఇంటి ముందున్న అరుగు, మెట్లు తొలగించడం జరిగింది. అయితే మిగతా ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. మిగతా ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని పార్వతయ్య అధికారులను కోరారు.



## ఎస్టీ హక్కులకు భంగం కలగకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయండి.



### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 01, రిపబ్లిక్ న్యూస్ ::** గ్రీన్ కో ఎలక్ట్రికల్ పవర్ ట్రాన్స్మిషన్ ఏర్పాటుకు సంబంధించి షెడ్యూల్ కులాల హక్కులకు భంగం కలగకుండా సబ్ డివిజనల్ కమిటీ సూచించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ కో ఎలక్ట్రికల్ పవర్ లైన్ ట్రాన్స్మిషన్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఐటిడిఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, నంద్యాల, డోన్ ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రీన్ కో ఎలక్ట్రికల్ పవర్ లైన్ ట్రాన్స్మిషన్ ఏర్పాటు నిమిత్తం డోన్ డివిజన్ పరిధిలో 13.23 హెక్టార్లు, నంద్యాల డివిజన్లో 4 హెక్టార్లకు సంబంధించిన భూములు షెడ్యూల్ కులాల వారికి భంగం కలగకుండా గ్రామ సభలలో తీర్మానించిన ప్రతిపాదనలను జిల్లా జిల్లాస్థాయి కమిటీ పరిశీలించి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టి కులాల వారి హక్కులకు భంగం కలగకుండా గ్రీన్ కో ఎలక్ట్రికల్ పవర్ లైన్ లు వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటర్ల సవరణకు సంబంధించి పెండింగ్ లో దరఖాస్తులను పూర్తి చేయండి.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 01, రిపబ్లిక్ న్యూస్ ::** ఓటర్ల సవరణకు స్వీకరించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తన కార్యాలయం నుండి ఓటర్ల సవరణ ప్రక్రియ 2025 పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఓటర్ల ఇంటింటి సర్వే ప్రక్రియ 99.07 శాతం పూర్తయిందని వివిధ ఫారంలకు సంబంధించి 4,488 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 10, నంద్యాల నియోజకవర్గంలో 5 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## అక్టోబర్ 1 న ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరపాలి.

### శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాలి.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం - అక్టోబర్ 1, 2024

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 1, రిపబ్లిక్ న్యూస్ ::** ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో పాలన, అభివృద్ధి వివక్ష నేపథ్యంలోనే రాష్ట్రం విడిపోయిన సంగతిని గుర్తు చేస్తూ ... నేటి ఆంధ్రప్రదేశ్లో అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి జరిగేలాగా పాలకులు కార్యాచరణ చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు. అక్టోబర్ 1, 1953 న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణను పురస్కరించుకొని మంగళవారం నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయి తెలుగు రాష్ట్రం ఏర్పడిన తదనంతరం తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంతో కలవడం మరల విడిపోవడంతో నాడు ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రమే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా కొనసాగుతుందన్న విషయం అందరికి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన ప్రభుత్వాలలో ఒక ప్రభుత్వం, ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణ విడిపోయిన జూన్ 2 న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా, ఇంకొక ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం తో తెలంగాణ కలిసిన నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా నిర్వహించడాన్ని బొజ్జా తప్పు పట్టారు.

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి అక్టోబర్ 1 న విడిపోయిన తెలుగు రాష్ట్రమే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొనసాగుతుండటం వలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అక్టోబర్ 1 వ తేదీన రాయలసీమ సాగునీటి సాధన సమితి గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇది కేవలం మొక్కుబడిగా నిర్వహించే కార్యక్రమం కాదు, శ్రీ బాగ్ ఒడంబడికా స్ఫూర్తితో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర అవతరణను గుర్తు చేసుకుంటూ, శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ హక్కులను పాలకుల ముందుంచి సాధించుకునే దిశగా చేపడుతున్న కార్యక్రమం అని బొజ్జా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి చెందిన ప్రాంతాలతో రాయలసీమ సమాన అభివృద్ధి చెందేలాగా ప్రభుత్వ విధానాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించాలి. రాయలసీమ సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టడానికి రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో42 శాతం నిధులు రాయలసీమకు కేటాయించాలి. అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానాభివృద్ధి సాధించడానికి ప్రధానమంత్రి యోజన నిధులు, స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా నిధులను సాధించేలా కృషి చేయాలి.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం, మిగులు జలాల మీద నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నికరజలాలు లభించేలాగా గోదావరి జలాల మళ్లింపు తదితర కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి. కృష్ణానది యాజమాన్య బోర్డ్ కార్యాలయం, హైకోర్టు, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాలను రాయలసీమలో సత్వరమే ఏర్పాటు చెయ్యాలి. రాయలసీమ చెరువుల నిర్మాణ, నిర్వహణ, వీటిని వాగులు, వంకలు, నదులు కాలువలతో అనుసంధానం, సామాజిక అడవుల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ, పెన్నా నది పునరుజ్జీవనం కోసం ప్రత్యేక పర్యావరణ కమిషన్ ఏర్పాటు చెయ్యాలి. పాలనా, అభివృద్ధి వికింద్రీకరణలో భాగంగా రాయలసీమలో ఏర్పాటుచేసిన అనేక సంస్థలను లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఉర్దూ యూనివర్సిటీ, విద్యుత్ నియంత్రణ కార్యాలయం, కొప్పెర్ల లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం, లా యూనివర్సిటి ల లో వివిధ కార్యాలయాల తరలింపు దిశగా ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలను, ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలి. పాలన వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ లను పూర్తిస్థాయిలో ఏర్పాటు దిశగా కార్యచరణ చేపట్టాలి. సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్ లను పూర్తిస్థాయిలో రాయలసీమలో ఏర్పాటు చేయడానికి, ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి, విత్తన ధ్రువీకరణ సంస్థల ప్రధాన కార్యాలయాలను, హార్టికల్చర్ కమిషనరేట్, హార్టికల్చర్ సంబంధించిన లాజిస్టిక్స్ కు , గిడ్డంగులకు సంబంధించిన అనేక మౌలిక వసతుల ఏర్పాటు దిశగా తక్షణమే కార్యాచరణాన్ని చేపట్టాలి.

రాయలసీమ సమగ్రాభివృద్ధిలో భాగంగా పైన తెలిపిన అంశాలు అమలయ్యేటట్లుగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ పర్వేజ్, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, నిట్టూరు సుధాకర్ రావు, రాఘవేంద్ర గౌడ్, మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం

### నంద్యాల లో జరుగుతున్న దీక్షల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించిన ప్రజా సంఘాల నేతలులి నాగరాముడు ,రాంబాబు, ధనుంజయ్, నాగరాముడు, నాయక్,శివ, షాహిద్

**నంద్యాల అక్టోబర్ 1 (రిపబ్లిక్ న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్ సేయిల్ ద్వారా ప్రారంభించాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమైన నిరాహార దీక్షలు

దీక్షలు ప్రారంభించి ప్రసంగించిన ఏ ఐ వై ఎఫ్ మాజీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, ఎస్ ఎఫ్ ఐమాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శి సోమన్న

ఈ దీక్షల్లో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు , పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పవన్,రాంబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయక్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎర్రిస్వామి, ఉదయ్, నాయకులు ప్రదీప్, రంజిత్, సురేంద్ర, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రాజా,జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, సహాయ కార్యదర్శి హరి వర్ధన్, నాయకులు ఇనాయతుల్లా, సతీష్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మధు, భాస్కర్, రవి, పిడిఎస్యు నాయకులు గిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయక్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి శివ , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి రాంబాబు , ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్,విశాఖ ఉక్కు రక్షణ కోసం రిలే దీక్షలు-విద్యార్థి యువజన సంఘాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించాలని సైల్ లో కలపాలని కోరుతూ విద్యార్థి యువజన 32 మంది విద్యార్థుల త్యాగాల ఫలితంగా, వందలాదిమంది వామపక్ష ఎమ్మెల్యేల రాజీనామాలతో, వేలాదిమంది రైతుల యొక్క త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే




ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తామని చెబుతూనే స్వరములో మార్పు చేసి నష్టాలు వస్తే ఎన్ని రోజులని భరిస్తారు అని మాట మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని స్టైల్ లో కలుపుతామని ప్రకటన చేస్తూనే రాత్రికి రాత్రి 4000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం దేనికి సాంకేతం అని ప్రశ్నించారు. వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి సొంత గనులు కేటాయించి, శాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తే ప్రజాగ్రహానికి లోన్ కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com